"చిక్కుడుకాయ కూర అమృతం! అది నీ చేత్తో పోసిన నీళ్ళ మహత్తా? వండిన చేతి మహత్తా?" అన్నాడు.

"పొగడ్తలు చాలు కాని, మీకేమన్నా కావాలంటే సూటిగా అడిగెయ్యండి" అంది అనసూయ కూర కలుపుకుంటూ.

"అది కాదు కాని అనూ! ఫ్రాడ్ చెయ్యటంలో కూడా ఎంత ధైర్యమో చూడు!" అన్నాడు ప్రకాశరావు.

"ఫ్రాడ్ చెయ్యటానికి ఉండాల్సింది తెగింపు కాని ధైర్యం కాదు." అంది చిక్కుడు కాయ కూరలో వచ్చిన సన్నటి పీచుని జాగ్రత్తగా తీసి ప్రక్కన పెడుతూ.

"తెగింపో, చావు తెలివితేటలో కాని, మావాడు ఛార్జి తీసుకోటానికి ముందున్న ఆఫీసర్లు ప్రభుత్వ ధనాన్ని ఎలా తిన్నారో చూడు!"

"మీరు అన్యమనస్కంగా భోజనం చేస్తున్నట్టా?" నవ్వుతూ అడిగింది అనసూయ.

"ఊహు! అలా అయితే పట్టుబడతాడు. తిన్నవాడు తెలివిగా స్పృహతోనే తిన్నాడు. నా తిండిలాగా అన్యమనస్కంగా చేసింది ఛార్జి హేండోవర్ చేసుకున్న మూర్తిగాడు."

"సాంబారు వెయ్యనా? ఊరగాయేమన్నా కలుపుకుంటారా?"

"ఏదో ఒకటి. నువ్వేది వేసుకుంటే అది."

ఘుమ ఘుమలాడే సాంబారు వేసి, గరిటెడు నెయ్యి వేసి, "సాంబారు పొడి ఈ రోజే చేశాను. ఘాటు బాగుంది కదూ! అప్పడం నంజుకోరేం?" అంటూ హెచ్చరించింది అనసూయ.

యాంత్రికంగా అనసూయ చెప్పినట్టు చేస్తున్నాడు ప్రకాశరావు. గడ్డ పెరుగు వేస్తూ అంది అనసూయ.

"భోజనం పూర్తి అయినాక మీ ఫ్రెండు సంగతి మాట్లాడుతుందాం. ఆదివారం మధ్యాహ్నం అయినా హాయిగా భోజనం చేయండి."


అవసరం తనది. మారుమాట్లాడకుండా తిని, భార్య అన్నీ సర్ది వచ్చేలోపు తాంబూలం సరంజామా అంతా తెచ్చి, ఆకులు తడి, మట్టి లేకుండా బట్టతో తుడిచి పెట్టి సిద్ధం చేశాడు. అనసూయ వంటింటి పని పూర్తిచేసి వచ్చింది. తమలపాకులకి సున్నం రాసి ఈనెలు తీస్తూ అడిగింది.

"ఇప్పుడు చెప్పండి మీ మూర్తిగారి సమస్య. అసలింతకీ ఈ మూర్తిగారెవరు? ఇంతకు ముందెప్పుడూ ఈయన గురించి చెప్పలేదే?"

"ఎ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఎ ఫ్రెండ్ ఇన్‌డీడ్ అని నన్ను వెదుక్కుంటూ వచ్చిన కాలేజ్ మేట్ చదువయ్యాక వాడితో కనెక్షన్ పెద్దగా లేకుండా పోయిందిలే.

"సరే విషయం చెప్పండి" అంది చుట్టిన చిలక ఇస్తూ. అనసూయ అందిస్తున్న చిలకలు తింటూ, అరమోడ్పు కనులతో చెప్పుకుపోతున్నాడు ప్రకాశరావు.

## జీవితం



జీవితమనే పదానికర్థం ఇదేనా
చరమాంకంలో తల్లిదండ్రులకు
పాపం! వృద్ధాశ్రమాలే శరణ్యమా!
దంపతుల అవగాహనా లోపంతో
విడాకులేనా తుది పరిష్కార మార్గం!
సహోదరుల సయోధ్యకు నిదర్శనం
వలస కుటుంబాల వేర్పాటు వాదమా!
లక్షలు వెచ్చించి పిల్లలకు చదువు
నేర్పితే
లక్ష్యశుద్ధిలేని జీవితమేనా వారి
ధ్యేయం!
కల్తీ మద్యం మత్తులో ఎందరికో
అకాల మరణాలు
అప్పుల బాధతో అన్నదాతలు
ఆత్మహత్యలు!
మానభంగాలు.. వరకట్న మరణాలు..
మహిళలకు లభించే నజరానాలు
ఇవేనా!
న్యాయం.. ధర్మం నేడవి
ఎక్కడున్నాయి?
అంతా స్వార్థ రాజకీయాల ప్రలోభాల
ప్రభావాలే!
నివశించడానికి జానెడు నేల..
తినడానికి నిత్యం పట్టెడన్నం నేడు
సామాన్యునికి అవి గగన కుసుమాలే!
వేదాంత ధోరణిలో ప్రవచించే
మహనీయుల కాలజ్ఞాన బోధలు..
అవి
ఏనాటికైనా జీవిత పరమార్థాన్ని
గుర్తించేనా!
మన సనాతన సంస్కృతీ
సంప్రదాయాలు.. అవి
మానవత్వ విలువలను చాటి చెప్పే
సుభాషితాలు!!

– తంగెళ్ళ పాండురంగ శర్మ

❋ ❋ ❋

అనగనగా ఒక జిల్లా రాజధానిలో ఒక ప్రభుత్వ ఆఫీసు. దాని తలకి (హెడ్‌కి) ఆక లెక్కువ. అలాగని చిరుతిళ్ళు సరిపోవు. ఏకంగా సింహం లాగా ఏనుగు కుంభస్థలమే కావాలి. సింహం ఆలోచించింది. ఫలితం పట్టణంలోని ప్రభుత్వాధికారుల సమావేశం. నగరంలో ఉండే సౌకర్యాలు పట్టణాలకి లేవనీ, నిజానికి తామందరూ రాజధానిలో ఉండాల్సిన వాళ్ళమే కానీ, తమ దురదృష్టంకొద్దీ, ఈ జిల్లా ప్రజలపై ఈ పట్టణ ప్రజలపై ఉన్న జాలికొద్దీ తామిక్కడ ఉద్యోగం చెయ్యవలసి వస్తోందనీ,... అదనీ... ఇదనీ... అందరూ తామేదో కోల్పోయామనుకొనేట్లు ప్రసంగించాడు. ఆ లోటు పూడ్చటానికి తానొక ఆలోచన చేశానన్నాడు. అందరి చేతా పదిసార్లు అడిగించుకొని, స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసిన విందు తర్వాత ఐస్‌క్రీమ్ తింటు ఉండగా చెప్పాడు తన ఆలోచనని. అందరూ అద్భుతం అంటూ సంతోషంతో పొగిడేశారు.

ఉత్సాహంతో అందరూ కూడబలుక్కుని యుద్ధప్రాతిపదిక మీద ప్రయత్నాలు సాగించారు. నిధులు సేకరించారు. మాచింగ్ గ్రాంట్లు ప్రభుత్వం నుండి, సంబంధిత శాఖల నుండి కేటాయించబడ్డాయి. సంవత్సరం తిరిగే సరికల్లా మంచి రిక్రియేషన్ క్లబ్ బిల్డింగ్‌తో సహా తయారయ్యింది. "గవర్నమెంట్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" అని రిజిస్టరు చేశారు. బిల్డింగ్‌కి కమ్యూనిటీ హాల్ అనే పేరు పెట్టారు. బాడ్మింటన్ కోర్టు, టెన్నిస్ కోర్టు, టేబుల్ టెన్నిస్ రూమ్ అన్నీ ఉన్నాయి అందులో. ఒక కార్డు రూం, ఒక లేడీస్ రూం

ప్రత్యేకం. జమా ఖర్చులూ, ఆడిట్ వగైరా అన్నీ సవ్యంగానే సాగుతున్నాయి.

అయిదేళ్ళు గడిచాయి. సింహంగారు ప్రమోషను మీద రాష్ట్ర రాజధానికి వెళ్ళిపోయారు. అంతా ఘనంగా వీడ్కోలిచ్చారు. అదే సందర్భంలో ఆయన స్థానంలో వచ్చిన వ్యాఘ్రంగారికి స్వాగతం కూడా పలికారు. సింహంగారు వ్యాఘ్రం గారికి ఛార్జి హేండోవర్ చేస్తూ అన్నీ వివరంగా చెప్పారు. చివరలో ఒకచోట ఆగిపోయి, వ్యాఘ్రంగారు నెమ్మదిగా సిప్ చేస్తున్న స్కాచ్‌ని ఒక్కసారిగా గొంతులో పోసేసుకుని ఆశ్చర్యంగా అడిగారు.

"ఇదెక్కడా కనపడలేదే?" అని

"ఇక్కడుందిగా!" సింహంగారు తాపీగా చెప్పారు.

"అంటే?"

"ఇక్కడే ఉంది"

"కాగితం మీద మాత్రమేనా?"

"చాలదా?"

"ఇన్‌స్పెక్షన్, ఆడిట్..." వ్యాఘ్రంగారి గొంతులో భయంకన్నా మేనేజ్ చేసే టెక్నిక్ చెప్పమన్న అభ్యర్థనే ధ్వనించింది.

"నీళ్ళు చూపించమన్న వాడిని స్కాచ్‌లో ముంచాలయ్యా!"


వ్యాఘ్రం అర్థం చేసుకుంటున్నాడు. వంట పట్టించుకోటానికి టైం ఇచ్చి మళ్ళీ గ్లాసు నింపాడు సింహం. తనూ ఒక గ్లాసు తీసుకుని "మెయింటెనెన్సు చాలు కదా, సాదరుకి!" అన్నాడు.

"గురువుగారూ! థ్యాంక్స్!" సింహం కాళ్ళమీద పడినంత పనిచేశాడు వ్యాఘ్రం.

❋ ❋ ❋

వ్యాఘ్రేశ్వరరావుకి ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోతూ, కుక్కుటేశ్వరరావుకి ఛార్జ్ అప్పగిస్తూ, తాను సింహం నుండి పొందిన హితబోధని, దానివల్ల తాను పొందిన మేలుని సవివరంగా చెప్పాడు. కుక్కుటేశ్వరరావు వేలు చూపితే హస్తం మింగే బాపతు. మెయింటెనెన్సుతో వ్యాఘ్రం బాగుపడితే, కుక్కుటం ఏకంగా రిపేరు చేయించాడు. ఐదేళ్ళదీ ఒక్క ఏడులోనే సంపాదించాలన్నది వీడి కక్కుర్తి. టర్మ్ పూర్తికాకుండానే బదిలీ అయింది. కుక్కిన కూడి కాశపడే వీడి కక్కుర్తి. బుద్ధి తెలిసే ట్రాన్స్‌ఫర్ చేశారంటారు కొందరు. కాదు, పనిష్మెంటుకి అంతా సిద్ధం అయిన స్టేజీలో ట్రాన్స్‌ఫర్‌కి అప్లయి చేసి లీవు పెట్టాడని

## మాజీల సంఘం!



అమీర్‌ఖాన్ మాజీ భార్య రీనాదత్తా, మాజీ అవబోతున్న సైఫ్ అలీఖాన్ భార్య అమృతాసింగ్, ఇంకా కొంతమంది సీనియర్ నటుల మాజీ భార్యలు కలిసి ఓ సంఘాన్ని పెట్టబోతున్నట్లు వినికిడి! ఇప్పటికే వీరంతా రెండు మూడు సమావేశాలు కూడా నిర్వహించినట్లు భోగట్టా! అయితే ఆ సంఘానికి ఏం పేరు పెట్టాలన్నదానిపైనే వాడిగా వేడిగా చర్చలు జరుగుతున్నాయట! పేరేం పెడితే బాగుంటుందో మనమే ఆలోచిద్దామా!

కొందరంటారు. ఏది ఏమయినా అతగాడి దగ్గర నుండే ఛార్జి తీసుకున్నాడు మూర్తి. అనారోగ్యంతో, లీవులో ఉన్నాడు గనక హడావుడిగా పూర్తిగా చెక్ చెయ్యకుండానే హేండింగ్ ఓవరు జరిగిపోయింది. అక్కడికీ ఆఫీసు వ్యవహారాలన్నీ వెరిఫై చేసి, చెక్ చేసి, హేండోవర్ చేసుకున్నాడు. క్లబ్‌లో ఏముంటుందిలే, అని ఫిజికల్ వెరిఫికేషన్ లేకుండా తీసుకున్నాడు. సమస్య అక్కడే తలెత్తింది.

❋ ❋ ❋

తమలపాకుల ఈనెలు తీసి, వక్కలు, యాలకులు, లవంగాలు, పచ్చకర్పూరం - ఇత్యాదులన్నీ వేసి చిలకలు చుట్టి భర్తకి ఇస్తోంది. మధ్యలో తనూ వేసుకుంటోంది అనసూయ. ప్రకాశరావు చెప్పటం పూర్తి అయింది. తమలపాకుల కట్టకూడా పూర్తి అయింది.

"చరిత్ర అంతా చెప్పారు సరే! ఇంతకీ మీ మిత్రుడి సమస్య ఏమిటి?" అడిగింది. అనసూయ ఈనెలన్నీ పొందికగా పెడుతూ.

"లేనిదాన్ని ఎలా చూపిస్తాడు?"

"ముందు వాళ్ళలాగానే"

"వీడలాంటివాడు కాదు కదా! పైగా, ఇప్పుడున్న ఆడిట్ ఆఫీసర్ పరమ నిక్కచ్చి మనిషి. అందుకేగా ముందున్న కుక్కుటేశ్వరావు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంది".

"నిప్పులాంటి వాడైతే నీళ్ళు పోస్తే సరి"

"సమస్యే నీళ్ళది కదా!"

"అందుకే అన్నాను. మీరు చెప్పటం మర్చిపోయారో, కావాలనే వదిలేశారో కాని, నా కర్థం అయింది అదే. సమస్య నీటికి సంబంధించిందని".

అనసూయ బుద్ధి సూక్ష్మతని మనసులోనే మెచ్చుకున్నాడు ప్రకాశరావు. దానితోపాటే చిన్న భయం...

"అది వాటరు కూలరూ, ఫ్రిజ్‌లాంటి చిన్నవి అయి ఉండవు. నీళ్ళ టాంకో, వాటర్ కనెక్షనో... అలాంటిదేదో అయి ఉంటుంది."

"చెప్పలేదా నేను?... అయినా నువ్వు గ్రహించేశావుగా! నీ ఊహ వాస్తవానికి దగ్గరలోనే ఉంది. నీ మెదడుకి ఇంకొంచెం పదును పెట్టు!"

"నీళ్ళు కరెక్ట్. పెద్ద మొత్తంలో సొమ్ము... రిక్రియేషన్ క్లబ్... మెయింటెనెన్సు... రిపెయిర్..." అర్ధనిమీలిత నేత్రాలతో, కుర్చీలో వెనక్కు వాలి, కొద్ది నిముషాలు ఆలోచిస్తూ ఉండిపోయింది అనసూయ.

"ఇది కనుక్కుంటే పరిష్కారం కూడా దొరికినట్టే," అనుకుంటూ కుతూహలంగా ఆమెనే చూస్తూ ఉన్నాడు ప్రకాశరావు.

"అది స్విమ్మింగ్ పూల్! యామై కరెక్ట్?" అంది అనసూయ మెరుస్తున్న కళ్ళతో.

"హండ్రెడ్ పర్సెంట్!" అన్నాడు ప్రకాశరావు. మళ్ళీ తనే మొదలుపెట్టాడు.

"వారం పదిరోజుల్లో ఆడిట్ ఉంది. అప్పటికి స్విమ్మింగ్ పూల్ చూపటం ఎలా? కట్టిద్దామన్నా సమయం చాలదు. అయినా, ఈ జీతం రాళ్ళ మీద బతికే వాడా ఖర్చెలా భరించగలడు?"

"తనకి తెలియదని చెప్పెయ్యటమే శ్రేష్ఠం" అంది అనసూయ.

"అలా వీలుకాదు. తను హేండోవర్ చేసుకున్నటుందిగా రికార్డుల్లో. ఇప్పుడేమైనా అంటే, ఛార్జి తీసుకున్నప్పుడు చూడలేదా?

## ఆడవాళ్లూ మీకు జోహార్లు
### కాకాని కమల



### మినీ కాదు మెనీ

ఐదేళ్ళ క్రితం అందాల పోటీల్లో పాదరసం లాంటి కదలికలు కనిపించాయి. చలాకి చమక్కులు మెరిశాయి. అది చూసి ఈ అందాల భామ... మిస్ ఇండియా రన్నర్ అప్ మినీ మీనన్ ఇక గ్లామరు తారగా తళుక్కుమంటుందని అందరూ అనుకున్నారు. కాని వారి అంచనా తప్పింది. ఆమె జర్నలిజంలో అడుగుపెట్టింది. సిఎన్‌బిసి ఛానల్‌లో గుక్క తిప్పుకోకుండా మాట్లాడుతూ అందర్నీ ఆకట్టుకోవటంలో దిట్టగా పేరొందింది. ఇటీవల హైద్రాబాద్ మేనేజిమెంటు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమానికి మినీ హాజర్ అయింది. ఆ సందర్భంగా చిన్నప్పట్నించి జర్నలిస్ట్‌ను కావాలి అనుకున్నాను. దాన్ని నెరవేర్చుకోవటమే నా సంకల్పం. అందుకే కమ్యూనికేషన్ స్టడీస్‌లో మాస్టర్ డిగ్రీ పూణే విశ్వవిద్యాలయంలో చేశాను. అక్కడ చదువు అయ్యాక బ్రిటన్ జర్నలిజంలో పి.జి. డిప్లమా పూర్తి చేశాను. ఆ తరువాత సిఎన్‌బిసిలో అవకాశం రావడంతో నా కల తీరింది అని చెప్పింది. ఎవ్వరికైనా కల తీరటం కన్నా కల నిజం అవటంకన్నా జీవిత సాఫల్యం వేరే ఏం ఉంటుంది చెప్పండి. మినీని అలా 'మెనీ'ని అభినందించకుండా ఉండగలమా? ❋

అన్న ప్రశ్న వస్తుంది. చూడలేదు అంటే పని మీద శ్రద్ధలేదు అన్న మచ్చ వస్తుంది. తప్పు చేసినవాళ్ళు తెలివిగా తప్పుకుని చేతులు కడుక్కున్నారు. తప్పు చెయ్యని వాడు ఇరుక్కుపోయాడు. తనమీద మచ్చ పడకుండా ఉండాలంటే ఏకైక మార్గం - వారం రోజుల్లో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం ఒక్కటే. కాని, అంత డబ్బు అతని దగ్గర లేదు. సమయమూ లేదు."

"మరో మార్గం ఉంది." సాలోచనగా అంది అనసూయ.

"ఏమిటి?"

"ఆయనెప్పుడూ అవినీతికి పాల్పడటం, లంచం తీసుకోవటంలాంటివి చెయ్యలేదా?"


"లేదు"

"ఎలా చెప్పగలరు?"

"నాకు తెలుసు"

"తను తీసుకోకపోతే పోనీ, ఆ ఆడిట్ ఆఫీసర్‌కి ఇచ్చి, వ్యవహారం సరిచేయమనండి."

"కుదరదు. ఆయన నిప్పని చెప్పానుగా!"




"అది నిప్పు, ఇదీ నిప్పే. ఉష్ణం ఉష్ణేన శీతలమ్."

"అంటే?..."

"ఇలా చెయ్యమని చూడండి. ఫిజికల్ వెరిఫికేషన్ లేకుండా ఛార్జి తీసుకున్నందుకు ఈ మాత్రం పనిష్మెంటు తప్పదు. వెంటనే, రేపే, స్విమ్మింగ్ పూల్ రిపేరుకి, మూసెయ్యటానికి కొత్తదాని నిర్మాణానికి కొటేషన్స్ కాల్‌ఫర్ చెయ్యమనండి. డేట్స్ పాతవి వేయించాలి. మర్చిపోవద్దు. కంపేరిటివ్ స్టేట్‌మెంట్స్‌లో రిపేరుకి, కొత్త నిర్మాణానికి ఒకే ఖర్చు పూడ్చటానికి అయ్యే ఖర్చు చాలా తక్కువగాను చూపించాలి. వాడేవాళ్ళు లేకపోవటంతో ఈ మాటని అండర్‌లైన్ చేయాలి. బాగుచెయ్యటానికి వీలులేని విధంగా దెబ్బతిన్న స్విమ్మింగ్ పూల్‌ని పూడ్చేసి, దాని మీద ఓపెన్ ఎయిర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరపటానికి అనువుగా "లాన్" పెంచటానికి నిర్ణయం తీసుకున్నట్లు, అమలు జరిపినట్లు ఫైలు తయారుచేసి చూపించమనండి. "పూల్"తో పాటు, "ఫైల్" కూడా క్లోజ్ అన్నట్లు మీ క్లబ్‌లో లాన్ ఉంది కదూ!"

అనసూయ మాటలని ఎర్రగా పండిన నోరు తెరుచుకుని వింటున్నాడు ప్రకాశరావు.

"చాలండీ! స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పేరుతో ఒకరు , నిర్వహణ పేరుతో ఇంకొకరు, బాగుచేత పేరుతో వేరొకరు, కాగితం మీదున్న స్విమ్మింగ్ పూల్ వల్ల బాగుపడ్డారు. మరొకళ్ళు బయటపడాలంటే, దాన్ని కాగితం మీదే పూడ్చెయ్యక తప్పదు. పాపం! క్లబ్ మెంబర్స్ అంతా స్విమ్మింగ్ 'ఫూల్స్'! ఏమంటారు?"

జవాబుకోసమన్నట్లు ఆగింది అనసూయ.

"థాంక్స్ అనసూయా! నీ తెలివి అమోఘం! మా అంచనాలకి అందదు. ఎంతో క్లిష్టమనుకున్న సమస్యని చిటికెలో తేల్చేశావు. నీకేం ఇస్తే రుణం తీరుతుంది చెప్పు?" ప్రకాశరావు ముఖం వెయ్యి వోల్టుల ప్రకాశంతో వెలిగిపోతోంది.

"స్విమ్మింగ్ పూల్ పూడ్చటానికి శాంక్షన్ అయిన డబ్బుతో నాకో వడ్డాణం చేయించండి మూర్తిగారూ! నాకది చాలు. మిగిలింది "నిర్మల్ హృదయ్‌కీ, మన వీధి చివరన ఉన్న అనాథాశ్రమానికీ...."

అలా చెప్పుకుపోతున్న అనసూయవంక ఆశ్చర్యంతో, ఆనందంతో చూస్తూ ఉండిపోయాడు ప్రకాశరావు ఉరఫ్ మూర్తి. ❋